క్లుప్తంగా

నేడు తిమిడెదపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం మంగళవారం మండలంలోని తిమిడెదపాడులో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డీ విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో స్థానిక వైద్యులతో పాటు, కొంత మంది స్పెషలిస్ట్ వైద్యులు కూడా హాజరవుతారని, అక్కడ అందించే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం


పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

వేటపాలెం: ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జీ సురేష్ సోమవారం తెలిపారు. బైపాస్ రోడ్డు మీదుగా ట్రాక్టర్స్‌తో ఇసుక తరలిస్తుండగా ఎస్సై ఆపి అనుమతి పత్రాలు అడిగారు. అయితే ఎటుంటి అనుమతి పత్రాలు చూపించక పోవడంతో ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కి తరలించారు. డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆరు నెలలకోసారి గుండె పరీక్షలు తప్పనిసరి

బల్లికురవ: నలభై సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి గుండె సంబంధించి ఈసీజీ, ఎకో ఎంజీయోగ్రామ్ పరీక్షలు చేయించుకోవాలని విజయవాడ హెల్ప్ వైద్యశాల వైద్యాధికారులు సాయిరెడ్డి కిరణ్ కోరారు. సోమవారం మండలంలోని వైదన, కొప్పరపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉచిత గుండె వైద్య శిబిరాలను నిర్వహించారు. వైదనలో 70 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో పది మందిని విజయవాడ వైద్యశాలకు రావాల్సిందిగా సూచించారు. శిబిరం ఏర్పాట్లను గ్రామ పంచాయతీ సర్పంచులు మేడా జయలక్ష్మి, బీ వెంకాయమ్మ, సెక్రటరీలు ప్రసాదరావు, అనీల్ కుమార్ పర్యవేక్షించారు.

దుగ్గిరాల వెళ్లి పింఛన్ అందించి..

చినగంజాం (పర్చూరు): అనారోగ్యంతో కుమార్తె ఇంటి వద్ద ఉండి చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందించాలనే లక్ష్యంతో వలంటీరు సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పింఛన్ అందించి వారి మన్ననలు పొందింది వలంటీర్. పర్చూరు మండలం ఉప్పుటూరుకు చెందిన షేక్ మౌలాలీకి పింఛన్ ఇవ్వడానికి ఇంటికి వెళ్లిన వలంటీర్ షేక్ షబానాకు మౌలాలీ విజయవాడ సమీపంలోని మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని తెలిసింది. వెంటనే ఆమె మణిపాల్ హాస్పిటల్‌కు వెళ్లింది. అయితే అక్కడ నుంచి డిశ్చార్జ్ అయిన మౌలాలీ గుంటూరు జిల్లా దుగ్గిరాల సమీపంలోని తుమ్మపూడి గ్రామంలో ఉన్న కుమార్తె ఇంటికి వెళ్లాడని హాస్పిటల్ సిబ్బంది అందించిన సమాచారం అందించారు. ఆమె ప్రయాస అనుకోకుండా అక్కడకు వెళ్లి మరీ పింఛన్ అందించింది. దీంతో మౌలాలీతో పాటు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించి, సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ సునీత


అద్దంకిలో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


పర్చూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహాత్ముడికి నివాళులర్పిస్తున్న నాయకులు

మహాత్మా గాంధీ సేవలు మరువలేం

- వాడవాడలా గాంధీజీ జయంతి
- వేడుకగా స్వచ్ఛతా హీ సేవా
- పలు సేవా కార్యక్రమాల నిర్వహణ

అద్దంకి/అద్దంకి రూరల్/బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల: దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి కృషిచేసిన మహాత్మా గాంధీజీ అడుగుజాడల్లో మనమంతా నడవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్పా అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీజీ జయంతి, స్వచ్ఛతా హీ సేవా ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరో ముఖ్య అతిథిగా రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరయ్యారు. దీనిలో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని గురించి అవగాహన కల్పించడం కోసం విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, అంగన్వాడీ, మెప్మా, విద్యార్థులతో మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండు, భవానీ సెంటర్ మీదుగా మరలా మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో అందరికీ స్వచ్ఛతా హీ సేవా నినాదాలు తెలిపే బనియన్లు, టోపీలను కమిషనర్ శ్రీనివాసులు అందించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ మన పరిసరలను మనమే శుభ్రపరుచుకోవాలన్నారు. దాంతో అందరికీ ఆరోగ్యం సమకూరుతుందని, పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం ద్వారా ప్రజలంతా స్ఫూర్తి పొందాలన్నారు. తొలుత మున్సిపల్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, పట్టణ పార్టీ నాయకుడు కాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేశ్, మేనేజర్ శ్రీదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డు ఇన్‌చార్జులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, అధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

■ అద్దంకి పట్టణంలోనూ, మండలంలోని వివిధ పాఠశాలల్లో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రోటరీ క్లబ్, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాయాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. మేదరమెట్ల సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యులు నివాళులర్పించి ఆయన సేవలు గర్తు చేశారు.

■ గాంధీజీ ఆశయ సాధనకు నేటి యువత కృషిచేయాలని జిల్లా రైతు అధ్యక్షుడు, మండల కన్వీనర్ చింతల పేరయ్య అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బల్లికురవలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ రాంబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వైదన, కొప్పరపాడు గ్రామాల్లోనూ గాంధీజీ విగ్రహాలకు ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు వీఆర్వోలు గ్రామ పెద్దలు, తదితరులలు పూల మాల వేసి నివాళులర్పించారు.

■ అహింసా, శాంతి మార్గంలోనే మనకు గాంధీజీ స్వాతంత్ర సాధించి పెట్టారని జెడ్పీటీసీ సభ్యురాలు రాయిణి ప్రమీళ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంగులూరు సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైయిన ఎంపీడీఓ రామాంజినేయులు గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంగులూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ భవనంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు ఖాంశీ, నాయకులు గాదే బ్రహ్మారెడ్డి, రామారావు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం నేటి ప్రభుత్వానికే సాధ్యం..

కారంచేడు/చినగంజాం/మార్టూరు/యద్దనపూడి: జాతిపిత గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రాష్ట్ర ప్రజలకు చేరువ చేయడం మన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమైందని తహశీల్దారు ఎస్ వెంకటరత్నం అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకొని తహశీల్దారు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ సుశీల, ఆర్ఐ అరుణ, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, వీఆర్ ఓలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

■ యద్దనపూడి పూనూరు సెంటర్‌లో ఉన్న బాపూజీ విగ్రహానికి ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు గుర్రం హనుమంతురావు, పోలిశెట్టి సుబ్రమణ్యం, కాకరపర్తి వెంకటకోటయ్య, సత్యనారాయణ, నాగమల్లేశ్వరావు, గ్రంధి నరసింహారావు పాల్గొన్నారు. యనమదల గ్రామంలో వాసవీ క్లబ్ యద్దనపూడి వారి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 25 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దారా బాల సుబ్బారావు, వ్యవస్థాపక అధ్యక్షుడు పోలిశెట్టి హనుమంతురావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సున్నా రామచంద్రరావు, పోలిశెట్టి బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

■ మార్టూరు మండలంలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి మార్టూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వలపర్ల సెంటర్‌లో గాంధీజీ విగ్రహానికి పాఠశాల విద్యార్థులు, ఆర్యవైశ్యులు ఘనంగా నివాళులర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. మార్టూరులోని అమ్మ అనాథ ఆశ్రమం, వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో, విన్నర్‌వీల్ క్లబ్, విశ్రాంత ఉద్యోగుల సంఘంలో స్థానిక పెద్దల ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

■ పర్చూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ సూచనలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కఠారి అప్పారావు, మల్లా శ్రీనివాసరావు, కంచనపల్లి రమేష్, గాదె సురేష్, కోట హరిబాబు, ఆకుల హేమంత్, లంకా శివ, ప్రసాద్, కటారి ప్రసన్న, తులసి సునీల్, కాలేషా, సుబ్రమణ్యం, చెంచు బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి..

చీరాల టౌన్/చీరాల రూరల్/వేటపాలెం: దేశాన్ని బ్రిటీష్ కబంధహస్తాల నుంచి విముక్తి కలిగించి తమ ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుల త్యాగాలు, పోరాటాలు మరువకూడదని, మహనీయుల అడుగుజాగడల్లో అందరు పయనించాలని తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. మహాత్మా గాంధీ జయంతి, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయంలో గాంధీజీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ యువత మహనీయుల అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీ పీకా సురేష్ బాబు, రీ సర్వే డీటీ దేవతోటి అర్జున్, వీఆర్వోలు కళ్యాణ్, వీరాస్వామి, కృష్ణారెడ్డి, వీఆర్‌లు పాల్గొన్నారు.

■ వేటపాలెం సారస్వత నికేతనం గ్రంథాలయంలో గాంధీ విగ్రహానికి పూళమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ విడిచి వెళ్లిన చేతికర్రను, వార్తా పత్రికలను పలువురు సందర్శించారు. దేశాయిపేటలోని అనాద వృద్ధ శరణాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పందిళ్లపల్లికి చెందిన శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీలాదేవి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, పాలు, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు బండ్ల తిరుమలాదేవి, పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు, శ్రీరాం గోవర్ధనరావు, కోటి స్వామి గుప్తా, బండ్ల వెంకటేశ్వర్లు, వృద్ధశరణాలయం కార్యదర్శి సత్రం మల్లేశ్వరరావు, అధ్యక్షుడు గుత్తి విశ్వేశ్వరరావు, మాజేటి సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

■ మరియమ్మపేటలోని సెయింట్ ఆన్స్ స్కూలు ఎన్‌సీసీ విద్యార్థులు ఎన్‌సీసీ ఆఫీసర్ జి. గోపినాథ్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి శివాలయం వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌అండ్‌పీఎం హైస్కూలు ఆవరణంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, రామకృష్ణ, డేగల తిరుపతిరావు, చారుగుళ్ల ప్రసాద్, శీరాం రమేష్, చింతా రమేష్, శ్రీనివాసరావు, పూర్ణ చంద్రరావు, బి. హేమంత్‌కుమార్, దరియా సాహేబ్, సభ్యులు పాల్గొన్నారు.

చీరాల అర్బన్: జాతిపిత మహాత్మా గాంధీజీ 154 వ జయంతి వేడుకలను స్థానిక నల్లగాంధీబొమ్మ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసి జాతిపితగా చిరస్థాయిగా నిలిచారన్నారు. బాపూజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తిరిగి తీసుకువచ్చేందుకు సీఎం వైఎస్ జగన్ గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లెల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

■ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం చీరాల యూనిట్ కార్యాలయంలో గాంధీజీ జయంతి నిర్వహించారు. సంఘ అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జి.శివప్రసాదరావు, కోశాధికారి జి.శివ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు దామర్ల బాపయ్య, మునీరుల్లా ఖాన్, చుండూరి కృష్ణమూర్తి, గుత్తి హేరంబరరావు, పి.రామనాగేశ్వర గుప్త, అంజయ్య, విద్యాసాగర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. రామారావు, మణిబాబు, జీఏవీ ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


రిటైర్డు ఉద్యోగుల సంఘ కార్యాలయంలో గాంధీజీ జయంతి నిర్వహిస్తున్న సభ్యులు


వేటపాలెం గ్రంథాలయంలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ


అద్దంకి: పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీ


బల్లికురవలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న జిల్లా రైతు అధ్యక్షుడు పేరయ్య


జే.పంగులూరులో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్


మేదరమెట్లలో గాంధీజీ విగ్రహం వద్ద ఆర్యవైశ్యులు


చీరాలలో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న తహశీల్దార్


చీరాలలో బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు


కారంచేడులో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహశీల్దారు వెంకటరత్నం


పూనూరులో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు


వలపర్లలో జాతిపిత విగ్రహం వద్ద స్థానికులు, విద్యార్థులు

మీరాబీ మృతదేహానికి బాలినేని నివాళులు

పర్చూరు: రాష్ట్ర హాజ్ కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్‌బాషా తల్లి షేక్ మీరాబీ (85) సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమంవారం ఉదయం పర్చూరు వచ్చి మీరాబీ మృతదేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిన పెట్రోల్ బంక్ వద్ద కొద్ది సేపు విశ్రాంతి తీసుకొని, స్థానిక నాయకులుతో మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు లింగిశెట్టి రామాంజనేయులు, చినగంజాం ఎంపీపీ అంకమరెడ్డి, పర్చూరు మాజీ ఎంపీపీ కొల్లా వెంకటరావు, గేరా రవీంద్రనాథ్‌ఠాగూర్, శ్రీనివాసరెడ్డి, యద్దనపూడి హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.


మీరాబీ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని


నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

చీరాల రూరల్: ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబానికి తనవంతు సాయంగా ఆర్థిక సాయమందించడం ఎంతో ఆనందంగా ఉందని పద్మాభాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ అన్నారు. స్థానిక జవహర్ నగర్‌లో నివాసముంటున్న వల్లూరి శ్రీనివాసరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అతని కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 7 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో వనమ జయకుమార్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.


ఆర్థిక సాయమందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్

యువకుడికి తీవ్రగాయాలు

మార్టూరు: లారీ, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. అందిన వివరాల మేరకు.. మండలంలోని కొనంకి గ్రామానికి చెందిన ఉమర్‌బాషా ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీదుగా దర్శి నుంచి కోనంకి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్టూరు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న లారీ ఉమర్‌బాషాను ఢీకొట్టటంతో రహదారిపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. అదే సమయంలో అటువైపు వెళ్తున్న ఎస్సై కె. కమలాకర్ గమనించి హైవే అంబులెన్స్‌ను రప్పించి క్షతగాత్రుడిని మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


క్షతగాత్రుడిని అంబులెన్స్‌లోకి ఎక్కిస్తున్న ఎస్సై కమలాకర్, 108 సిబ్బంది

సంక్షేమం, అభివృద్ధే జగనన్న ధ్యేయం

- గడప గడపలో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన అందిస్తున్నాడని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం రాత్రి ఆయన మండలంలోని వెలమవారిపాలెం సచివాలయం పరిధిలోని చిన జమ్మలమడక, కొత్త జమ్మలమడక కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న తీరు, సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చడంతోపాటు రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభించిందన్నారు. 2024లో ప్రజాదరణ ఉన్న జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు చింతలపేరయ్య, సచివాలయాల జేసీఎస్‌అధ్యక్షుడు డీ నరేశ్, గ్రామ సర్పంచ్ నూనె ప్రబుదాస్, ఎంపీటీసీ అంజమ్మబాయి, స్థానిక నేతలు గద్దల మరియబాబు, మావిళ్లపల్లి చిరంజీవిరావు, వెంకటేశ్వరరావు, టీ సుబ్బారావు, చింతల శ్రీనివాసరావు, షేక్ శ్రీను వలి, పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

ఉత్సాహంగా చిల్డ్రన్స్ రిట్రీట్

చీరాల రూరల్: స్థానిక పేరాల సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ బ్రాంచ్ చర్చి పేరాల ఆధ్వర్యంలో సోమవారం సండే స్కూలు చిల్డ్రన్స్ వన్‌డే రిట్రీట్‌మెంట్ ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా చర్చి పాస్టర్లు రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కేరి, పిల్లి దేవదాసు, మూకిరి రత్న శేఖర్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ రిట్రీట్‌కు చీరాల, బాపట్ల, తెనాలి, గుంటూరులకు సంభందించిన 34 లూథరన్ చర్చిల నుండి 1,500 మంది సండేస్కూలు చిన్నారులు హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రేమ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ఇస్తర్ల బాబు రావు, అగాపే ఆస్పత్రి అధినేత డాక్టర్ రాజ్ సిల్వన్, చర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్‌లు హాజరై చిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు. స్కూలు సూపరింటెండెంట్ చుక్కా బ్యూలా లారెన్స్, ఎం. హేమలత, సెక్రటరి కె. బ్లెస్సీ, ట్రెజరర్ రిక్కీ, సండేస్కూలు టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న సండేస్కూలు చిన్నారులు

అలరించిన కవి సమ్మేళనం

అద్దంకి: సృజన సాహిత్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కవి సమ్మేళన కార్యక్రమం ఆహుతులను అలరించింది. ఈ సమ్మేళన కార్యక్రమం స్థానిక కమతేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ అర్జేడీ యూ దేవపాలన అధ్యక్షత వహించారు. కవి సమ్మేళన కార్యక్రమాన్ని కే అనీలకుమారి నిర్వహించారు. దీనిలో భాగంగా సృజన వ్యవస్థాపకుడు ఇలపావులూరి సుబ్బారావు రచనలపై సమీక్ష నిర్వహించారు. హాస్య కవితా ప్రవీణ ఇలపావులూరి సుబ్బారావు రచనలు కడుపుబ్బా నవ్వించేలా ఉంటాయన్నారు. డీఏం సత్యనారాయణ ఇలపావులూరి రచించిన హనుమాన్ శతకంలో పద్యాలను విశ్లేషించారు. తరువాత పాలపర్తి జ్యోతిష్మతి, గాడేపల్లి దివాకరదత్తు, ఇలపావులూరి శేషతల్ప సాయి, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, సాహితీవేత్తలు పాల్గొన్నారు.


గాంధీజీకి, ఇలపావులూరి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న సభ్యులు